batukammanews.com
TEL/2019/78873
# బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
14 సెప్టెంబర్ 2026
సోమవారం

ఇందిరమ్మ టవర్స్ LIG ఇళ్ల లబ్ధిదారులకు

## ఈ వారంలోనే కేటాయింపు పత్రాలు

6,660 మంది అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి

బ్రోకర్లు, మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దు

తెలంగాణ హోసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి. గౌతమ్

2 లో







- ఉమ్మడి జిల్లాలో అటవీ భూముల ఆక్రమణ వెనుక ఫారెస్టు అధికారులు
- జనాలు తక్కువ . . . అటవీ భూముల కబ్జా ఎక్కువ
- కాసులకు ఎకరాల కొద్ది భూమి కబ్జాకు సహకారం
- వేటు పడుతున్న వెనుకడుగు వేయని జంగ్లత్ అధికారులు

## చేను మేసేందుకు

2 లో

# కంచే సహకారం

నిజామాబాద్, బతుకమ్మ : నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని బొల్లారం ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ విక్టర్ మార్టిన్‌ను సస్పెండ్ చేస్తూ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఉత్తర్వులు జారీ చేయడం కలకం రేపింది. గడిచిన వారం ఇదే రేంజ్ లోని శెట్‌పల్లి బీట్‌లో పని చేస్తున్న బీట్ ఆఫీసర్ శ్యాంసుందర్ పై వేటు పడింది. కేవలం ఎల్లారెడ్డి ఫారెస్టు రేంజ్ పరిధిలో ఏడాది కాలంలో మూడవ అటవీ అధికారి సస్పెన్షన్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.గతేడాది ఎల్లారెడ్డి ఎఫ్ ఆర్ వో ఓంకార్ ను అటవీ భూముల అన్యక్రాంతం విషయంలో ఆయన వ్యవహార శైలిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేయడం ఆనాడు అటవీ శాఖలోనే ఉమ్మడి జిల్లాలో సంచలనం రేపింది.

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా చిట్టడువులకు ప్రసిద్ధి. ఉమ్మడి జిల్లాలో వన్యప్రాణులకు కొదవలేదు. మొన్నటివరకు కేవలం చిరుతలు, ఎలుగుబండ్లు, జింకలు, దుప్పులు, కుందేళ్ళు, అడవిపందులకు కొదవలేదు. ఉమ్మడి జిల్లాలో సిరికొండ, ధర్పల్లి, డిచ్ పల్లి, ఇందల్వాయి, మోపాల్, నిజామాబాద్ రూరల్, బాన్సువాడ, భీంగల్, కమ్మర్ పల్లి, ఎల్లారెడ్డి, మాచారెడ్డి, సదాశివనగర్, గాంధారి ప్రాంతాలలో చిట్టడవులు ఉన్నాయి. ఆయా ప్రాంతాలలో గతంలో కంటే అడవులు విస్తీర్ణం తగ్గిపోయింది. ప్రధానంగా జనావాసాలు పెరుగుతూ అటవి ప్రాంతం క్రమంగా క్షీణిస్తుంది. ఇటీవల కాలంలో తడోబా, గడ్చిరోలి నుంచి వచ్చిన రెండు పెద్ద పులులు నిజామాబాద్ జిల్లాకు వచ్చి కనిపించకుండాపోయాయి. అవి ఎలా అద–శ్యమయ్యాయనే విషయాన్ని అటవీ అధికారులు ఇప్పటికి నిర్ధారించలేదు. కానీ ఇదే కాలంలో చిరుతల వేట వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అయితే వన్యప్రాణుల వేట కంటే ముఖ్యంగా అటవీ భూముల ఆక్రమణ యధేచ్చగా సాగుతుంది. దాని వెనుక అటవీ అధికారులు ఉండడంతోనే ఈ తతంగం జరుగుతుందనే విషయం బహిర్గతం అయింది.



అధ్యక్షులు.
కే. రాజు

5 లో



ప్రధాన కార్యదర్శి,
కే. భూపేందర్

## సీఎం హామీకి మూడేళ్లు పూర్తి

### సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలి

తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి కే. భూపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19 వేల మంది ఒప్పంద ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు.

– హైదరాబాద్, బతుకమ్మ

లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో

2 లో

## మట్టి వినాయకుల పంపిణీ..



ఇందూరు, బతుకమ్మ : మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు సభ్యులు ప్రణయ్ కుమార్ తెలిపారు. నగరంలోని జవహర్ రోడ్డులో గల కిసాన్ షాపింగ్ మాల్ వద్ద ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు

ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు

## నాగరాజు పుట్టినరోజు వేడుకలు



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కెంపుల నాగరాజు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని గీతాభవన్ లో ఆదివారం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బీసీ నాయకులు అందరూ జై బీసీ అని నినాదాలు చేసి, బీసీల ఐక్యతను ముందుకు తీసుకుపోదామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల ఐక్యతను కాపాడుతూ మరింత ముందుకు తీసుకువెళ్లే దిశగా కృషి చేస్తామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమములే జిల్లా నాయకులు రేవంత్ , బొబ్బిలి నర్సయ్య, ఎనుగందుల మురళి, శ్రీనివాస్ గౌడ్, బరికుంట శ్రీనివాస్, ఆమంద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

– ఇందూర్, బతుకమ్మ

## సమాజంలో ఆర్యవైశ్యులు

# గొప్ప పాత్ర పోశిస్తున్నారు

హైదరాబాద్, బతుకమ్మ : పేద ఆర్యవైశ్య కుటుంబాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. సౌమ్యులు, మానవతావాదులుగా పేదల విశ్వాసానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఆర్యవైశ్యులు సమాజంలో గొప్ప పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ , పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. పేద ఆర్యవైశ్య కుటుంబాల పిల్లలకు ఈ ఆత్మగౌరవ భవనం

2 లో




సీఎం రేవంత్ రెడ్డి

సంపూర్ణంగా ఉపయోగపడేలా చూడాలని ప్రతినిధులకు సూచించారు. సాధారణ ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టిన మహాత్మా గాంధీ భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచంలోని ఏ దేశానికి వెళ్లినా మహాత్మా గాంధీ విగ్రహాలు కనిపిస్తాయని గుర్తుచేశారు.

# ఇందిరమ్మ టవర్స్ LIG ఇళ్ల లబ్ధిదారులకు ఈ వారంలోనే కేటాయింపు పత్రాలు

హైదరాబాద్, బతుకమ్మ :ఇందిరమ్మ టవర్స్ LIG గృహాల లక్కీ డ్రాలో ఎంపికైన అభ్యర్థుల్లో ఇప్పటివరకు 6,660 మంది అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మిగిలిన అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలనను కూడా ఈ వారంలోనే పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా నిర్ధారించబడిన లబ్ధిదారులకు ఈ వారంలోనే అధికారిక కేటాయింపు పత్రాలు (Allotment Letters) జారీ చేస్తామని తెలిపారు. లక్కీ డ్రాలో ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు కేటాయించబడుతుందా లేదా అనే ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయి పరిశీలన, అర్హత నిర్ధారణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్లు, మధ్యవర్తులు ఇల్లు మంజూరు చేయిస్తామని లేదా అధికారులతో మాట్లాడి సహాయం చేస్తామని చెబుతూ అమాయక లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. "గృహాల కేటాయింపు ప్రక్రియలో బ్రోకర్లు, మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులకు ఎలాంటి పాత్ర లేదు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ లేదా ఇతర రూపంలో డబ్బులు చెల్లించవద్దు. గృహాల కేటాయింపు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశించిన అర్హతలు,అధికారిక ప్రక్రియ ఆధారంగానే జరుగుతుంది" అని వి.పి. గౌతమ్ స్పష్టం చేశారు. గృహానికి సంబంధించిన మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, చెల్లింపు గడువు ఇతర సూచనలను కేటాయింపు పత్రంతోపాటే అధికారికంగా తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు. కేటాయింపు పత్రంలో పేర్కొన్న అధికారిక బ్యాంకు ఖాతాకు మాత్రమే నిర్ణీత మొత్తాన్ని చెల్లించాలని సూచించారు. ఇతర వ్యక్తులు తెలిపే ఖాతాలకు లేదా వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు జమ చేయవద్దని హెచ్చరించారు. ఇల్లు మంజూరు చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగినా లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించాలని కోరినా వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు గృహాల కేటాయింపు, క్షేత్రస్థాయి పరిశీలన, కేటాయింపు పత్రాలు, మొదటి విడత చెల్లింపు తదితర అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ tghb.telangana.gov.in లిను సందర్శించవచ్చు లేదా కాల్ సెంటర్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చు. తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారికంగా జారీ చేసే ప్రకటనలు, కేటాయింపు పత్రాలు, సంబంధిత అధికారుల సూచనలను మాత్రమే విశ్వసించాలని వైస్ ఛైర్మన్, హౌసింగ్ కమిషనర్ లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు

# సమాజంలో ఆర్యవైశ్యులు గొప్ప పాత్ర పోశిస్తున్నారు



ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక మంత్రిగా కొణిజేటి రోశయ్య అందించిన విశేషమైన సేవను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సరుకులు అరువుగా ఇచ్చే విషయంలో మానవతతో వ్యవహరించే ఆర్యవైశ్యులు విశ్వాసానికి బ్రాండ్ అంబాసిడర్లని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ముందు చూపుతో వ్యవహరించడం, జాగ్రత్తగా ఉండటం ఆర్యవైశ్యుల డీఎన్‌ఏలోనే ఉందన్నారు. ఆర్యవైశ్యులంతా కలిసికట్టుగా, సమైక్యంగా ఒక్కతాటిపై నడిస్తేనే బలం చేకూరుతుందని, తద్వారా రాజకీయాల్లో తమ వాటాను తామే సాధించుకోగలరని ముఖ్యమంత్రి సూచించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చామని గుర్తుచేశారు.

# చేను మేసేందుకు కంచే సహకారం

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వన్యప్రాణుల వేట వ్యవహారంలో, అటవీ భూముల ఆక్రమణలో అటవీ అధికారుల ప్రమేయం ఉండడం ఆ శాఖకు మచ్చగా మారింది. ప్రధానంగా కాసులు ఇస్తే భూముల కబ్జాకు అడవుల నరికివేతకు వారే సహకరిస్తున్నారనే విషయం బహిర్గతమౌతుంది. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదం ఉన్న సమయంలో అటవీ భూముల కబ్జాలు పోడు పట్టాల రూపంలో జరిగిన చెట్ల నరికివేత మాత్రం ఆగింది. వన్యప్రాణుల వేట అంతగా లేకుండే. కానీ గత రెండు దశాబ్దాలుగా అటవీ భూముల అన్యక్రాంతం పెరిగిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. అడవి విస్తీర్ణం తగ్గడంతో వర్షాభావ పరిస్థితుల వల్ల కమ్మర్ పల్లి, సిరికొండ, సదాశివనగర్, గాంధారి, మాచారెడ్డి, ఎల్లారెడ్డి ప్రాంతాలు నెలవుగా మారాయి. ఆయా ప్రాంతాలను వాతావరణ శాఖ నాన్ కమాండ్ ఏరియాలుగా ప్రకటించే దుస్థితి ఏర్పడింది. ఎందుకంటే అక్కడ ఉన్న జనాభాకు జరుగుతున్న అటవీ భూముల కబ్జాలకు సంబంధం లేని పరిస్థితి ఏర్పడింది. జనాభా తక్కువ, భూముల కబ్జా ఎక్కువ అన్న పరిస్థితి నెలకొంది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో అటవీ భూముల అన్యక్రాంతంలో సంబంధిత శాఖాధికారుల ప్రమేయం ఇటీవల కాలంలో ఎక్కువైంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్తగా ఏర్పడ్డ సిరికొండ ఫారెస్టు రేంజ్ లో భూముల ఆక్రమణ విషయంలో మొదటి ఎఫ్ఆర్ వో వినయ్ నాయక్, ఎఫ్ ఎస్ వో సాయికిరణ్, జంగిలోడి తాండ బీట్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని సస్పెండ్ చేశారు. అదిచాలదన్నట్లు ఇటీవల కాలంలో వన్యప్రాణుల వేట విషయంలో కమ్మర్ పల్లి ఫారెస్టు రేంజ్ పరిధిలో భీంనగర్ బీట్ ఆఫీసర్ తిరుపతిపై వేటుపడింది. అంతేగాకుండా సౌత్ ఫారెస్టు రేంజ్ పరిధిలోనూ సంయుక్తపై కూడా వేటు వేశారు. గత కొంత కాలంగా సిరికొండ, మాచారెడ్డి, గాంధారి, నార్త్ రేంజ్ పరిధిలోనూ చింతకుంట ఏరియాలలో భూముల కబ్జా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సిరికొండ మండలం న్యావనంది బీట్ పరిధిలోని జంగిలోడి తాండ భూముల విషయంలో ఏకంగా గ్రామస్తులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి అటవీ భూమి అన్యక్రాంతం కాకుండా కాపాడాలని నిరసన చేయాల్సిన దుస్థితి తలెత్తింది. అప్పటి వరకు అటవీ అధికారులు స్పందించిన దాఖలాలు లేకపోవడంతో గ్రామస్తులే భూముల రక్షణకు నడుం బిగించాల్సిన పరిస్థితి నెలకొంది.

# లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ...

. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో వినాయకుడికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. విఘ్నాలను తొలగించే భగవంతుడు వినాయకుడు అని తెలిపారు. తమ ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నగరంలోని అన్ని మండపాలకు చెందా రూపంలో సహకారం చేశామని చెప్పారు. పురాణాల ప్రకారం మట్టి వినాయకులను పూజించాలన్నారు. అలాగే స్వాతంత్రోద్యమంలో ఐక్యత కోసం బాలగంగాధర్ తిలక్ వినాయకుల ఉత్సవాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి మురళి, నాయకులు మరవార్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రక్షణ సమితి అధ్యక్షురాలిని కలిసిన

## షేక్ మతీన్..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలం రాయకూర్ గ్రామానికి చెందిన టిడిపి పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ మతీన్ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. అతి త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.



# బైక్ రైడర్ డాక్టర్ ప్రవీణ్ సాహసం!...

### రెండు చక్రాలపై 2 లక్షల కిలోమీటర్లు..
### వైద్యం వృత్తి.. యాత్ర ప్రవృత్తి...
### బైక్ పై భారతదేశాన్ని చుట్టేస్తున్న రుద్రూర్ గ్రామ యువకుడు డాక్టర్ ప్రవీణ్...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : బైక్ అంటే కేవలం వాహనం కాదు.. అది ఒక భావోద్వేగం అని నిరూపిస్తున్నాడు రుద్రూర్ గ్రామానికి చెందిన డాక్టర్ ప్రవీణ్. వృత్తిరీత్యా వైద్యుడిగా ఎంతో మందికి సేవలందిస్తూనే, ప్రవృత్తిరీత్యా బైక్ రైడర్ గా దేశంలోని అనేక ప్రాంతాలను తన బైక్ పై చుట్టేశాడు. ఇప్పటివరకు ఆయన తన బైక్ పై దాదాపు 2 లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేసి రికార్డు సృష్టించాడు. 2013 లో బిఎస్ 3 పాత మోడల్ బైక్ తో ఇప్పటి వరకు దాదాపు 1.5 లక్షల కి.మీలు ప్రయాణం చేశాడు. 2019 లో లాంగ్ రైడ్స్ ఆంధ్రా తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, ఉత్తర్ఖండ్, గుజరాత్, 11 జ్యోతిర్లింగాలతో పాటు ద్వారక, కాశి తిరుపతి, శ్రీశైలం, విజయవాడ, అన్నవరం, భద్రాచలం, షిర్డీ, చార్ధం యాత్రలను తన బైక్ పై సందర్శించారు. అదేవిధంగా ఉత్తరాఖండ్ కు 3 సార్లు, బద్రినాథ్ కు 2 సార్లు, ప్రపంచంలోనే ఎత్తులో ఉండే శివాలయం తుంగనాథ్ టెంపుల్ కి మైనస్ టెంపరేచర్ లో వెళ్ళాడు. గుజరాత్ లోని పాకిస్తాన్ బోర్డర్ అయిన నడాబెట్ వరకు రైడ్ చేశాడు. ఉదయం నుండి రాత్రి వరకు కేవలం 80 కి.మీ స్పీడ్ తో 800 కి. మీ. వెళ్ళాడు. అలాగే 4ఐ4 కార్లు కూడా ఇబ్బంది పడే అత్యంత కఠినమైన రోడ్స్ అయిన ఉత్తరాఖండ్ లోని అధికైలాష్ ఓంపర్వాత్ వరకు వెళ్ళాడు. అదేవిధంగా స్ప్లెండర్ బైక్ తో కూడా శ్రీశైలం, విజయవాడ, భద్రాచలం, విశాఖపట్నం, అన్నవరం వరకు, కుంభమేళ సమయంలో 300 కి. మీ. ట్రాఫిక్ జామ్ అయిన రోజు కాశి నుండి నాన్ స్టాప్ గా 24 గంటలు 1250 కి. మీ. రైడ్ చేశాడు. చిన్నప్పటి నుండి బైక్ అంటే ఇష్టం. డాక్టర్ అయ్యాక కూడా ఆ ఇష్టాన్ని వదులుకోలేదు. ప్రతి టూర్ నాకు కొత్త అనుభవాన్ని, కొత్త మనుషులను పరిచయం చేస్తుంది. ఇది ఒక రకమైన మెడిటేషన్ లాంటిది" అని




డాక్టర్ ప్రవీణ్ అంటున్నారు. వచ్చే నెల అక్టోబర్ 1న కర్ణాటక, తమిళనాడు, కేరళ పుణ్యక్షేత్రం దర్శనం కోసం వెళ్తున్నాడు. కేవలం దైవ దర్శనం కోసం మాత్రమే రైడ్ చేస్తున్నానని తెలిపారు. ఆయన సాహసాన్ని గ్రామస్తులు, యువత స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. రుద్రూర్ గ్రామం నుండి ఇంత పెద్ద రైడర్ రావడం మా అందరికీ గర్వకారణమని గ్రామ పెద్దలు అంటున్నారు. అదేవిధంగా యువకులు రైడింగ్ చేసే సమయంలో హెల్మెట్, రైడింగ్ జాకెట్ తో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.








# బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ సస్పెండ్

## అంగన్ వాడి టీచర్ పట్ల అసభ్యప్రవర్తన పై హైకమాండ్ సీరియస్

జగిత్యాల, బతుకమ్మ : అంగ న్ వాడి టీచర్‌తో అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఫిర్యాదులపై బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్‌ను రాష్ట్ర పార్టీ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ ఘటనపై జిల్లా బీజేపీ అధ్యక్షుడు,?జిల్లా ఇన్‌చార్జి రాష్ట్ర పార్టీకి ఫిర్యాదు చేయగా,?బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పూదరి అరుణ తదితరులు సెప్టెంబర్ 11న బాధిత అంగన్వాడీ టీచర్‌ను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బాధిత అంగన్వాడీ టీచర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి, ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఘటనకు సంబంధించిన వార్తలు ప్రింట్??సోషల్ మీడియాలో రావడంతో పార్టీ ప్రతిష్ఠకు నష్టం కలిగిందని రాష్ట్ర పార్టీ పేర్కొంది. రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సిఫార్సు మేరకు విచారణ పూర్తయ్యే వరకు కొక్కు గంగాధర్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అలాగే ఏడు రోజుల్లోగా తన వివరణను రాష్ట్ర పార్టీ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించింది. కాగా?ఈ వ్యవహారంలో ఎంపీ అరవింద్ తగ్గేదేలే?అన్నట్లుగా వ్యవహరించారనీ, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వ్యక్తి పట్టణ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు జగిత్యాల


భారతీయ జనతా పార్టీ
తెలంగాణ
BHARATIYA JANATA PARTY
TELANGANA
Dr. Shyamprasad Mukherjee Bhavan, Opp. Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.
Office: 040-24653535, 24653311, Fax: 040-24653929, e-mail: bjptsonline@gmail.com

To 12.09.2026

Sri. Kokku Gangadhar,
BJP Jagtial Town President,
R/O. Jagtial Town,
Jagtial District. (TS).
Phone:99634 69473.

Sir,

The State Party has received complaints from Jagtial District BJP President and Jagtial District BJP Incharge against you stating that you have misbehaved with one Anganvadi Teacher at Jagtial and they have further stated that BJP State Executive Member Smt.P.Aruna along with Jagtial District Mahila Mocha President and others have personally met the said Anganvadi Teacher on 11.09.2026 and on their enquiry the said Anganvadi Teacher has confirmed about the said incident and your misbehaviour with her. The news about the said incident have published in print and social media platforms which caused serious loss and damage to our party and our party's image in the general public. As you are aware our party committed to respect woman and working for their empowerment in all fields. The said alleged incident show that you are working against the party interest, ideology and guidelines in grave violation of our party discipline.

In view of the above complaints about your alleged in-disciplinary act against a woman and after careful consideration of the contents of the complaints and its nature of seriousness and on the recommendation of State Disciplinary Committee, our Party State President has decided to temporarily suspend you from the party with immediate effect, pending enquiry.

Further, you are hereby called upon to submit your explanation to our State Party Office within seven days from the date of receipt of this letter, failing which further action follows.

Treat the matter as most urgent.

(Ravinder Viswanath)
Convener, State Disciplinary Committee, TS

Copy to:
1. Sri N. Ramchander Rao Garu, BJP State President TS.
2. Sri Dr. Rachakonda Yadagiri Babu, BJP Jagtial District President.

జిల్లా కేంద్రంలో పార్టీ కార్యక్రమాలను ఎలా నిర్వహించగలమనే విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అదేవిధంగా బాధిత అంగన్ వాడి టీచర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే సహకారం తీసుకున్నారనే వార్తలు కూడా అర్వింద్ ఆగ్రహానికి మరింత కారణమయ్యాయని సన్నిహితుల సమాచారం. ఏదేమైనా?పార్టీ క్రమశిక్షణ విషయంలో తాను రాజీపడేది లేదని,?పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గబోననే స్పష్టమైన సంకేతాలను ఎంపీ అరవింద్ మరోసారి ఇచ్చారనే చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది.

# ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులైనా కళాకారుల కల నెరవేరలేదు

## మేనిఫెస్టోలో పెట్టిన జీవోను అమలు చేసి కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ ఉద్యమంలో ఊరూర తిరిగి ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన అర్హులైన కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని నిరుద్యోగ కళాకారుల జిల్లా అధ్యక్షుడు చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి మహేందర్, కోశాధికారి రమేష్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పి వెయ్యి రోజులు పూర్తి అయిన కళాకారుల కు ఉద్యోగాల కల నెరవరేలేద న్నారు. శాసనసభలో కళాకారుల పై కపట ప్రేమను చూపుతూ మాట్లాడిన సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల కోసం మేనిఫెస్టోలో పెట్టిన జీవోను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. వెంటనే నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చే దిశగా కార్యచరణ రూపొందించాలని, లేనిపక్షంలో 33 జిల్లాల కళాకారులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామ న్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా అర్హులైన కళాకారులు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కళాకారుల జీవితాలు ఎంతో దుర్భరంగా మారాయన్నారు. ఆనాడు ఉద్యమం కోసం చేస్తున్న ఉద్యోగాలు పనులు వదిలేసి ఉద్యమించామని, ఇప్పుడు ఉపాధి లేక ఇల్లు గడవని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కళాకారులు అందరికీ న్యాయం చేస్తామని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 550 మందికి సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకున్నా రనీ, అసలైన అర్హులైన నిజమైన కళాకారులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా అర్హులను గుర్తించి ఉద్యోగాలు కల్పించి,మా కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఎన్నికల్లో కళాకారులను ఆదుకుంటామని వెయ్యి ఉద్యోగాలు ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందనీ, గాంధీభవన్ లో మేనిఫెస్టోలో కూడా పెట్టారని,ఆనాటి పిసిసి అధ్యక్షులు ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింద న్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాటై రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎంతో మంది ఎమ్మెల్యేలను మంత్రులను అధికారు లను కలిసిన లాభం లేకుండా పోయిందనీ, ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ నాయకులు అర్హులైన కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారథిలో వెయ్యి ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని కోరారు.నిన్న జరిగిన శాసనసభలో సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కళాకారుల ను ఆదుకుంటామని కాలయాపన మాటలు మాట్లాడారు తప్ప కళాకారుల బతుకుల లో వెలుగులు నింపాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని తెలుస్తుంద న్నారు. ప్రభుత్వం కళాకారులను ఆదుకోకుంటే తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాలోని కళాకారులను కలుపుకొని రాష్ట్రస్థాయిలో నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.

# జాతీయ లోక అదాలత్ లో 6649 కేసులు పరిష్కారం

## విజయవంతం చేసిన అధికారులను,సిబ్బందిని అభినందించిన సీపీ



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 6649 కేసులు రాజీపడి పరిష్కారమైనట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. బిఎన్ఎస్, ఎస్ఎల్ఎల్ 462 కేసులు, సైబర్ క్రైం 71 కేసులు, ఈపెట్టి 3109, డీడీ, ఎంవి యాక్టు 3007 మొత్తం 6649 కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదర్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా నిజామాబాదు జిల్లా కు సైబర్ క్రైమ్ , వివిధ కేసులలో రాజీ మార్గం జరిగిందన్నారు. జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా ఉంచడంలో కృషి చేసిన అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది, కోర్టు సిబ్బందిని అభినందించారు. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవా డానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశ మని,అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ కుదుర్చుకో వడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు. ముఖ్యంగా సైబర్ బాధితులకు సత్వర న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ ఆధ్వర్యంలో ఏడు కమీషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు, ప్రతి జిల్లాలో డీసీని ఏర్పాటు చేసి డీఎస్పి స్థాయి అధికారులచే పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నిజామాబాదు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సైబర్ నేరాలలో ఈ జాతీయ మెగా లోక్-అదాలత్ నందు 71 సైబర్ క్రైమ్ కేసులలో 24,02,552 రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలెవరైనా సైబర్ మోసాలకు గుర యినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి పోర్టల్ నందు లాగిన్ అయి దరఖాస్తు చేయవచ్చున్నారు.

# ఆలయాల్లో చోరికి పాల్పడ్డా వ్యక్తి అరెస్టు

## 75 వేల విలువైన ఆభరణాలు స్వాధీనం

తాడ్వాయి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం పీరా మాయి కుంట శివారులోని దుర్గామాత సేవాలాల్ ఆలయాల్లో చోరికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ సేవాలాల్ దుర్గామాత ఆలయాల్లో ఈ నెల 9న గుర్తు తెలియని వ్యక్తి చోరికి పాల్పడి అరతులం బంగారు ముక్కుపుడక, తులం వెండి ముక్కుపుడక, అరతులం బంగారు పుస్తెల జత, 30 తులాల వెండి గొలుసులు చోరి చేశారని ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి సిఐ వీరయ్య, తాడ్వాయి ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు, సాంకేతిక సమా చారంతో దర్యాప్తు చేసి పిరమాయి కుంట తాండలోని పల్లెగడ్డకు చెందిన జాదవ్ ప్రేమ్ దాస్ ను అదుపులోకి తీసుకోవడంతో చోరి కేసు కొలిక్కి వచ్చిందని తెలిపారు. అతని వద్ద నుంచి 70 వేల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రేమ్ దాస్ ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చగా రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసును చాకచక్యంగా చేదించిన సదాశివనగర్ వీరయ్య, తాడ్వాయి ఎస్సై నరేష్, సిబ్బంది సాయిబాబా, సురేష్, యాదగిరిలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# 37వ డివిజన్‌లో మట్టిగణపతులు పంపిణీ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగరంలోని 37వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టెంట్ హౌస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డితో పాటు నగర మేయర్ ఉమారాణి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మనవంతుగా కృషి చేయాలని, ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఎర్రం గంగాధర్, ప్రవీణ్, కో ఆప్షన్ సభ్యులు బొబ్బిలి మురళి,స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, సుదర్శన్ రెడ్డి




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన వినాయకుని ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షా లతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని,పర్యావరణ సమతుల్యతను కాపాడు కునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



# కుప్పకూలిన విమానం

## ఇద్దరు దుర్మరణం

వెబ్ డెస్క్, బతుకమ్మ : అమెరికాలోని శాన్ డియేగోలోని మాంట్ గోమెరీ - గిబ్స్ ఎగ్జిక్యూటివ్ విమానాశ్రయంలో విమానం కుప్పకూలింది. సెస్నా స్కైహాక్ విమానం నేలను తాకగానే భారీగా మంటలు చెలరేగాయి.ఆ మంటల్లోనే ఇద్దరు సజీవ దహనం అయ్యారని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై అధికారులు విచారణ చేస్తున్నారు.



# గురువులదే దేశ భవిష్యత్తుకు అసలైన పునాది





- అన్ని రంగాల అభివృద్ధికి గురువులే అద్యులు. తల్లిదండ్రులతో సమానమైన దైవిక స్థానం ఉపాధ్యాయులదే.
- బడ్జెట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బందిలో 80 శాతం మంది మహిళలే
- బి – స్మార్ట్ ద్వారాజిల్లాలో వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య
- కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా గ్రామీణ ప్రాంతాల్లో బడ్జెట్ పాఠశాలల విద్యా వ్యాప్తి
- ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్ అవార్డు ఇవ్వడం అభినందనీయం.
- బడ్జెట్ స్కూల్ యాజమాన్యాల కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం
- ఎల్లవేళలా కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటాను.
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.

మోర్తాడ్, బతుకమ్మ :సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని, తల్లిదండ్రులతో పాటు గురువులకు కూడా సమాజంలో అత్యున్నత స్థానం ఉందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆర్ ఎన్ బి ఫంక్షన్ హాల్ లో బి బిస్మార్ట్ (బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అఫ్ తెలంగాణ ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 'గురు పూజోత్సవం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తులు కాదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని ఆయన అభివర్ణించారు. మాతృదేవోభవ, పితృదేవోభవ తరహాలోనే ఆచార్య దేవోభవ అని మన సమాజం భావిస్తుందని గుర్తుచేశారు. ఒక చిన్నారి పాఠశాలలో చేరినప్పుడు ప్రపంచం గురించి ఎలాంటి అవగాహన ఉండదని, అలాంటి పసిమనసులకు క్రమశిక్షణ, జ్ఞానం, నడవడిక నేర్పించే గురువులు విద్యార్థుల జీవితంలో చెరగని ముద్ర వేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమాజంలో శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయ నాయకులు, చివరికి సీఎంలు, పీఎంలు అయిన వారందరూ ఎవరో ఒక ఉపాధ్యాయుని వద్ద చదువు నేర్చుకున్నవారేనని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఒక రంగానికి పరిమితం చేయలేమని, అన్ని రంగాలకు అద్యుడు గురువేనని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్, బడ్జెట్ పాఠశాలల వ్యవస్థపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రభుత్వాలు చదువు, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యతను కలిగి ఉంటాయని అన్నారు. అయితే, మన దేశంలో 40 నుంచి 50 శాతం మాత్రమే ప్రభుత్వాల ద్వారా విద్యారంగం అందుబాటులో ఉంటోందని, మిగతా 50 నుంచి 60 శాతం విద్యారంగాన్ని ప్రైవేట్ రంగమే మోస్తోందని, ఇది ఎవరూ కాదనలేని సత్యమని తెలిపారు.ప్రైవేట్ రంగంలోనూ రెండు రకాల వ్యవస్థలు ఉన్నాయని, ఒకటి భారీ కార్పొరేట్ విద్యా వ్యవస్థ కాగా, రెండోది మధ్య, దిగువ మధ్యతరగతి పిల్లల కోసం సేవలందిస్తున్న బడ్జెట్ పాఠశాలల వ్యవస్థ అని అన్నారు.కార్పొరేట్ స్కూల్స్ కేవలం డబ్బున్న వారికే అందుబాటులో ఉంటాయని, కానీ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి విద్యార్థులకు మాత్రం ఈ బడ్జెట్ పాఠశాలలే విద్యను అందిస్తున్నాయని అన్నారు. బడ్జెట్ స్కూల్స్ వ్యవస్థ కేవలం ఒక వ్యాపారంగా కాకుండా, తాము బతుకుతూ మరో పది మంది ఉపాధ్యాయులను బతికిస్తూ సమాజానికి సేవ చేసే వ్యవస్థగా కొనసాగుతోందని ప్రశంసించారు.కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా గ్రామీణ ప్రాంతాల్లో బడ్జెట్ పాఠశాలలు విద్యా వ్యాప్తి చేస్తున్నాయని, ఈ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచింగ్, ఎనాన్– టీచింగ్ స్టాఫ్‌లో దాదాపు 80 శాతం మంది మహిళలే ఉన్నారని, వీరి కుటుంబాల నిర్వహణలో ఈ ఉపాధ్యాయ వృత్తి ఎంతగానో దోహదపడుతోందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ పరిధిలో సుమారు 60 పాఠశాలలు ఉండగా, వాటిలో 30 వేల మంది విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారని , అలాగే 2,500 నుండి 3,000 మంది వరకు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఉపాధి పొందుతున్నారని వెల్లడించారు. ప్రతి పాఠశాల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇద్దరు ఉపాధ్యాయులను ఎంపిక చేసి 'బెస్ట్ టీచర్' అవార్డులతో సత్కరించడం అభినందనీయమని, ఈ రకమైన ప్రశంసలు ఉపాధ్యాయుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడితేనే సమాజం, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని, ఆ గొప్ప భవిష్యత్తుకు ఉపాధ్యాయులే అసలైన పునాది అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాను ఎల్లప్పుడూ బడ్జెట్ స్కూల్స్ అసోసియేషన్‌కు, ఉపాధ్యాయులకు ఒక కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక అలరించాయి. ఈ సందర్భంగా చిన్నారులను ఎమ్మెల్యేర్ అభినందించారు ఈ కార్యక్రమంలో బి బి స్మార్ట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి,ఫౌండర్ షఫీ, జిల్లా అధ్యక్షులు నంబుల గిరి,సెక్రటరీ రవీందర్, కోశాధికారి హరీష్, బి బి స్మార్ట్ పాఠశాలల మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ ఎన్ఐటీలో సీట్లు పొందిన అన్నాచెల్లెలు

### అభినందించిన గ్రామస్తులు



జుక్కల్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం మారుమూల సరిహద్దు ప్రాంతమైనప్పటికీ ఇక్కడ ప్రతిభావంతులైన విద్యార్థులు ఎందరో ఉన్నారు. దీనికి నిదర్శనంగా చిన్న గ్రామమైన పడంపల్లికి చెందిన అన్నాచెల్లెళ్లు పట్టుదలతో చదివి ఉన్నత విద్యలో సీట్లు సాధించారు. పావుడే గంగాధర్--సరస్వతి దంపతుల కుమారుడు వెంకటసాయి విష్ణు ఎంబీబీఎస్ సీటు సాధించగా, కుమార్తె ప్రీతిక జేఈఈ మెయిన్స్‌లో 95 శాతం మార్కులు సాధించి, జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత పొంది ఎన్ఐటీలో ప్రవేశం పొందింది. రైతు కుటుంబంలో జన్మించిన వీరు తల్లిదండ్రుల కష్టాలను కళ్లారా చూస్తూ పేదరికాన్ని జయించాలన్న లక్ష్యంతో, వారి పేరును నిలబెట్టాలన్న దృఢసంకల్పంతో చదువులో రాణించారు. వెంకటసాయి విష్ణు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందగా, ప్రీతిక జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లోని ఎన్ఐటీలో సీటు సాధించింది. తల్లిదండ్రుల కష్టాలతో పాటు తాత రాంపటేల్, మేనమామ శ్రీనివాస్ పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకుని తామిద్దరం విజయం సాధించామని వెంకటసాయి విష్ణు తెలిపారు. వైద్యాధికారిగా మారి పేద, బడుగు, బలహీన వర్గాలకు వైద్య సేవలు అందిస్తానన్నారు.ఇంజనీర్‌గా మారి దేశసేవకు అంకితం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రీతిక తెలిపారు. తమ పిల్లల కోసం పడిన కష్టాలకు ఫలితం దక్కిందని తల్లిదండ్రులు పావుడే గంగాధర్, సరస్వతి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జుక్కల్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు అన్నాచెల్లెళ్లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందించారు.

## ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభలను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ 4వ మహాసభలు సెప్టెంబర్ 28,29,30 ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని అట్టి మహాసభలకు రైతు, రైతు కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య కోరారు. ఆదివారం మహాసభ పోస్టర్లను జిల్లా కేంద్రంలోని ఎన్. ఆర్. భవన్ లో జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి లు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని అమెరికా యూరోపియన్ దేశాలతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇట్టి ఒప్పందాల మూలంగా సంపన్న దేశాలు ఆహార ఉత్పత్తులను ఎలాంటి సుంకాలు లేకుండా మనదేశంలో కుప్పలు, కుప్పలుగా, దిగుమతి అవుతాయని మన ఉత్పత్తులను ఎగుమతి చేస్తే అధిక సుంకాలు విధిస్తారని వార న్నారు. ఈ విధంగా రైతు పంటల కు ధరలు లేక పెట్టుబడి ఖర్చులు పెరిగి మన దేశ రైతులను నిలువు దోపిడీకి మరియు అప్పుల చక్రబం ధంలో చిక్కుకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారులిరైతు ఆదా యాన్ని రెట్టింపు చేస్తానన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీసం ఎం. ఎస్. పి మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని పార్లమెంటులో తీసుక రావడంలో తీవ్రంగా విఫలమయ్యారని వారు అన్నారు. ఇటీవల విద్యుత్ చట్టం, విత్తన చట్టం, వి రామ్ జి, చట్టాలను తీసుకువచ్చిన ఈ చట్టాల వల్ల రైతులు తమ భూముల నుండి బేధకల్ అయితారని రైతులు భూముల నుండి కూలీలు ఉపాధి నుండి దూరమవుతారని కావున నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నూతన చట్టాలను తక్షణమే రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కావున ఈ మహాసభలు విజయవంతం చేయడానికి జిల్లా నుండి రైతు, రైతు– కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు బి. సాయిలు, జిల్లా నాయకులు అగ్గు చిన్నయ్య, రాపాని గంగాధర్,అనంతయ్య, నరసగౌడ్, రామా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలు జరుకోవాలి

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, బతుకమ్మ :విఘ్నాలను తొలగించి, విజయా లను ప్రసాదించే విఘ్నేశ్వరుడైన శ్రీ గణేశుని ఉత్సవాలను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి జిల్లాల ప్రజలకువినాయక చవితి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణనాథుని కృపతో ప్రతి కుటుంబంలో సుఖసంతో షాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో ఎదురయ్యే అన్ని విఘ్నాలు తొలగిపోయి అభివృద్ధి, విజయాలు చేకూరాలని ఆకాంక్షిం చారు.వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసే మండపాల వద్ద భక్తి, శాంతి, సోదరభావం, సామాజిక ఐక్యత ప్రతిబింబించేలా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించుకోవాలని కోరారు.శ్రీ విఘ్నేశ్వరుని



ఆశీస్సులతో నిజామాబాద్ జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సంపద, సౌభాగ్యం నిండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

# సీఎం హామీకి మూడేళ్లు పూర్తి

## సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలి

గత ప్రభుత్వ హయాంలో 2023 సెప్టెంబర్ 13న హన్మకొండలోని ఏకశిలా పార్క్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న సమయంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులను సగర్వంగా సచివాలయానికి ఆహ్వానించి 100 రోజుల్లో సమస్యలు పరిష్కరించి రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2026 సెప్టెంబర్ 13 నాటికి ఆ హామీకి సరిగ్గా మూడేళ్లు పూర్తయినా ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 2025 జనవరిలో 29 రోజుల సమ్మె అనంతరం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన సమ్మె విరమణ హామీలు కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. ముఖ్యంగా సమ్మె కాలపు వేతనాలు, ఇతర ఆర్థిక ,ఆర్థికేతర సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. సమగ్ర శిక్ష లో గత 15--20 సంవత్సరాలు సేవలందించిన ఉద్యోగులు ఎలాంటి రిటైర్మెంట్ ప్రయోజనాలు లేకుండా ఖాళీ చేతులతో పదవీ విరమణ చేయాల్సి వస్తోందని, ప్రతి నెలా ఒకరిద్దరు ఉద్యోగులు తీవ్ర మనోవేదనతో పదవీ విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, సమ్మె విరమణ ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, రీ-ఎంగేజ్‌మెంట్ విధానాన్ని ఎత్తివేసి ఆటో రీ-ఎంగేజ్‌మెంట్ అమలు చేయాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా సుదూర ప్రాంతాల్లో పనిచేస్తున్న, బదిలీ కోరుకునే ఉద్యోగులకు తక్షణమే బదిలీ అవకాశం కల్పించాలని,పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనంగా 20 లక్షలు కల్పించాలని, 29 రోజుల సమ్మె వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, సుమారు 19 వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని కే. రాజు, కే. ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అధ్యక్షులు.
కే. రాజు



ప్రధాన కార్యదర్శి,
కే. భూపేందర్

# శివాజీ మహరాజ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : చత్రపతి శివాజీ మహరాజ్ ఆశయాలను సమాజము లో ముందుకు తీసుకెళ్లి సమాజానికి ఆదర్శంగా నిలువలని శ్రీ శివాజీ మహారాజ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ శివాజీ పాటిల్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గీతా భవన్ కార్యాలయంలో ఆదివారం జిల్లా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల బాధ్యులు అందరూ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఆలోచనలను, ఆదర్శాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ఎక్కడైతే శివాజీ మహారాజ్ విగ్రహాలను ఏర్పాటు చేశారు ఆ కమిటీ అక్కడ పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా మండల స్థాయిలోని శివాజీ ఆలోచనలను, ప్రతి గ్రామీణ ప్రాంతంలోనూ ప్రతి గ్రామానికి శివాజీ మహరాజ్ ఆదర్శమైన ఆలోచనలను ముందుకు తీసుకువెళ్తూ... యువతని చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లేందుకు, వారికి ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసుకొని, ప్రతి కుటుంబాన్ని సాంప్రదాయబద్ధంగా, ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామీణ స్థాయి నుండి ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రవికుమార్, ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్, రాజేశ్వర్, జాయింట్ సెక్రెటరీ అంబదాసు, దిగంబర్ పాండ్రి, కృష్ణ పాటిల్, పలు మండలల నాయకులు జి రాజు, సుభాష్, సిరికొండ వెంకట్ రెడ్డి, రాకేష్, సుధాకర్, ప్రశాంత్ దుబ్బ, కొల్లపాకు రాజు గౌడ్, బి నవీన్, అరుణ్ కుమార్, ప్రకాష్, శ్రీనివాస్, రాజయ్య, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన బాజిరెడ్డి గోవర్ధన్

బాన్సువాడ, బతుకమ్మ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలకు, బాన్సు వాడ నియోజకవర్గ ప్రజానీకానికి అధికారులకు అనధికారులకు, మీడియా మిత్రులకు, రాజకీయ పార్టీ నాయకులకు, కార్యకర్తల కు, బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శు భాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి విజయాలను అందించే దైవంగా, వినాయకున్ని హిందూ సమాజం కొలుచుకుంటుం దని అన్నారు. దైవ పూజలను, ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యతనిస్తామని బాజిరెడ్డి గోవర్దన్ తెలిపారు. వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపుకుంటూ పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడినపడి, పాడి పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని ఏకదంతున్ని బాజిరెడ్డి గోవర్ధన్ ప్రార్థించారు.




# ఎంఈఎఫ్ అసోసియేట్ ప్రెసిడెంట్ బాబా శ్రీనివాస్‌కు సన్మానం



ఇందూర్, బతుకమ్మ : మాదిగ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాదు ఆధ్వర్యంలో ఉమెన్స్ కాలేజీ కంటేశ్వర్ లో ఆదివారం బాబా శ్రీనివాస్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఏడిఈ గా పదోన్నతి పొందిన సందర్భంగా వారిని,అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గుడ్ల రాములు,కేశపురం రమేష్ ఆధ్వర్యంలో సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మహేష్ కుమార్, కోటేశ్వరరావు, గంగయ్య, గంగాధర్, రాములు, భూమన్న, దుర్గన్న, గంగాధర్, రాజయ్య , నర్సిములు, చాంధయ్య, తాండ్ర నర్సయ్య, సంజీవయ్య పాల్గొన్నారు.



# మోర్తాడ్‌లో మంత్రి సీతక్క బహిరంగ సభను విజయవంతం చేయాలి




మోర్తాడ్, బతుకమ్మ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల ప్రజాపాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను అందిస్తున్న శుభ సందర్భంగా తేదీ 15-09-2026 మంగళవారం రోజున ఉదయం 10:00 గంటలకు మోర్తాడ్ మండల కేంద్రంలోని సండే మార్కెట్ వద్ద బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించు బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏలాల శ్రీనివాస్ రెడ్డి, కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్,ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్, కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, శ్రీనివాస్, బద్దంలింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సోలార్ విద్యుత్‌తో పర్యావరణ పరిరక్షణ

సదాశివనగర్, బతుకమ్మ : ప్రకృతి సిద్ధంగా లభిస్తున్న సోలార్ ఉత్పత్తితో వినియోగంతో ప్రకృతిని పరిరక్షించాలని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణి కంపెనీ లిమిటెడ్ కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ సాలియ నాయక్ అన్నారు. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల శివారులో అక్షయ్ రెడ్డి సోలార్ ప్రయివేట్ విద్యుత్ ప్లాంట్ ను ఎస్ఈ ఆదివారం కంపెనీ యాజమానులు మంద ప్రకాష్ రెడ్డి, మంద ప్రియతం రెడ్డి, మంద అక్షయ్ రెడ్డి లతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. మొట్టమొదటి సారిగా ప్రైవేట్ రంగంలో రెండు మెగావాట్స్ సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మితం కావడం సంతోషదాయకమన్నారు. సోలార్ విద్యుత్ వలన వినియోగదారులకు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. సూర్యభగవానుని కిరణాల నుండి వచ్చే కాంతులే సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కారణాలు అవుతాయని పేర్కొన్నారు. ప్రజల విద్యుత్ అవసరాలు పెరగడం మూలంగా విద్యుత్ డిమాండ్ కూడా పెరిగిందని తెలిపారు. దేశ అభివృద్ధికి అవసరమైన పరిశ్రమలకు, డాటా సెంటర్ లకు తదితరాలకు విద్యుత్ చాలా అవసరమైన నేపథ్యంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఏకకై వనరు అని సాలియా నాయక్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు తోడుగా ప్రయివేట్ రంగాలు చేదోడుగా నిలిస్తే దేశ ప్రగతి పరుగులు పెట్టి అభివృద్ధి చెందిన దేశంగా వర్ధిల్లుతుందని ఆయన అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి వలన సహజ సిద్ధంగా ఏర్పడిన వనరులను కాపాడుకుని ప్రజల జీవన ప్రమాణాలను పెంచిన వారం అవుతామని ఆయన వివరించారు. మంద రెడ్డి కుటుంబం దాదాపు ఎనిమిది కోట్ల రూపాయల పెట్టుబడితో సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వలన కామారెడ్డి జిల్లాకు మేలు చేసినవారు అయినారని సాలియా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డివిజనల్ విద్యుత్ ఇంజనీర్ (ఆపరేషన్స్ )నంద కుమార్,ఎమ్ ఆర్ టి డివిజనల్ ఇంజనీర్ కళ్యాణ్ చక్రవర్తి, టెక్నీకల్ డివిజనల్ ఇంజనీర్ విజయ్ సారథి, కమర్షియల్ అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్, ఆపరేషన్ ఎడిఇ నరేష్ కుమార్, ఎఇ గంగాధర్, తెలంగాణ రాష్ట్ర సోలార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంగారెడ్డి, సీనియర్ న్యాయవాదులు కృపాకర్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, స్వరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భనిరోధక ట్యాబ్లెట్లను ఎక్కువగా వాడే మహిళల్లో సంభవించే పోషకాల లోపం ఇదే.. ఏం చేయాలంటే..?



మహిళలు గర్భనిరోధక ట్యాబ్లెట్లను ఎక్కువగా గర్భధారణను నివారించేందుకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ ట్యాబ్లెట్లు శరీరంలోని హార్మోన్ సంకేతాలను మార్చడంతో పాటు, కాలక్రమేణా కొన్ని పోషకాలను శరీరం గ్రహించే, ఉపయోగించే, నిల్వ చేసుకునే విధానంపై కూడా ప్రభావం చూపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గర్భనిరోధక ట్యాబ్లెట్లను దీర్ఘకాలంగా ఉపయోగించే మహిళలు తమ ఆహారంలో కొన్ని విటమిన్లు, ఖనిజాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం మంచిదని సూచిస్తున్నారు. పోషకాల స్థాయిలు తగ్గినా ప్రతిసారి సాధారణ రక్త పరీక్షల్లో స్పష్టంగా కనిపించవు. కొందరిలో మానసిక స్థితి, శక్తి స్థాయిలు, చర్మ ఆరోగ్యం, నిద్ర లేదా అనారోగ్యం నుంచి కోలుకునే విధానంలో మార్పులు కనిపిస్తాయి. అందుకే శరీరంలో వచ్చే మార్పులను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైతే నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యం.

**విటమిన్ బి6, బి12..**


విటమిన్ బి6పై మహిళలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇది మానసిక స్థితిని నియంత్రించడంలో, నాడీ సంకేతాలకు సంబంధించిన రసాయనాల తయారీలో, హార్మోన్ల జీవక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. చికెన్, సాల్మన్ చేప, అరటిపండ్లు, పొద్దుతిరుగుడు విత్తనాల్లో విటమిన్ బి6 లభిస్తుంది. విటమిన్ బి12 కూడా శరీరానికి ఎంతో అవసరం. శక్తి ఉత్పత్తి, నాడీ వ్యవస్థ పనితీరు, ఎర్ర రక్త కణాల తయారీలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. గుడ్లు, పాల ఉత్పత్తులు, మాంసం, విటమిన్ బి12తో సమృద్ధి చేసిన పోషక ఈస్ట్ వంటి ఆహారాల ద్వారా దీన్ని పొందవచ్చు. ఫోలేట్ కూడా మహిళల ఆహారంలో ఉండాల్సిన ముఖ్యమైన పోషకం. శరీరంలోని కణాల తయారీ, మరమ్మత్తు ప్రక్రియలకు ఇది అవసరం. భవిష్యత్తులో గర్భధారణను పరిగణనలోకి తీసుకునే మహిళలకు ఫోలేట్ మరింత ముఖ్యమైనదిగా నిపుణులు పేర్కొంటున్నారు. ఆకుకూరలు, పప్పులు, ఆస్పరాగస్, సిట్రస్ పండ్లలో ఫోలేట్ లభిస్తుంది.

**మెగ్నీషియం..**

మెగ్నీషియం కూడా గమనించాల్సిన మరో ముఖ్యమైన ఖనిజం. మానసిక స్థితి, నిద్ర నాణ్యత, కండరాల పనితీరులో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. గుమ్మడి గింజలు, పాలకూర, డార్క్ చాక్లెట్, బాదం వంటి ఆహారాల్లో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. జింక్ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంతోపాటు చర్మం గాయాలను నయం చేయడంలో, హార్మోన్ల సమతుల్యతలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. షెల్‌ఫిష్, శనగలు, జీడిపప్పు వంటి వాటిలో జింక్ లభిస్తుంది. సెలీనియం శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడంతోపాటు థైరాయిడ్ గ్రంథి పనితీరుకు కూడా మద్దతు ఇస్తుంది. బ్రెజిల్ నట్స్, గుడ్లు, చేపలు సెలీనియంను అందించే మంచి ఆహార వనరులు.

**విటమిన్ సి..**

విటమిన్ సి కూడా మహిళల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలలో ఒకటి. ఇది కణాలను రక్షించడంతోపాటు కొల్లాజెన్ తయారీలో సహాయపడుతుంది. ముఖ్యంగా చర్మ ఆరోగ్యానికి కొల్లాజెన్ కీలకం. కివీ పండు, క్యాప్సికమ్, బ్రోకలీ, స్ట్రాబెర్రీల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఇ కణాలను రక్షించడంలో, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. పొద్దుతిరుగుడు విత్తనాలు, బాదం, అవకాడో వంటి ఆహారాల్లో విటమిన్ ఇ లభిస్తుంది. కాబట్టి గర్భనిరోధక ట్యాబ్లెట్లను ఉపయోగించే మహిళలు ఈ పోషకాలు లభించే ఆహారాలను తమ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. అయితే గర్భనిరోధక ట్యాబ్లెట్లు వాడుతున్న ప్రతి మహిళలో ఈ పోషకాలు తప్పనిసరిగా లోపిస్తాయని భావించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ మార్పుల గురించి తెలుసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మరింత మెరుగ్గా అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా చాలా కాలంగా గర్భనిరోధక ట్యాబ్లెట్లను ఉపయోగిస్తూ, తమ శక్తి, మానసిక స్థితి, నిద్ర, చర్మం లేదా ఇతర ఆరోగ్య అంశాల్లో మార్పులను గమనించే మహిళలు అవసరమైతే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.



# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ వినూత్న నిరసన..





### బొర్లంలో గడపగడపకూ 1000 రోజుల బాకీ కార్డుల పంపిణీ... హామీలు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తాం... బీఆర్ఎస్ నాయకులు...

బాన్సువాడ బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని బొర్లం గ్రామంలో ఆదివారం వినూత్న నిరసన చేపట్టారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి 1000 రోజుల బాకీ కార్డులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని ప్రకటించిందని, అయితే అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడిచినా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇతర హామీలను ప్రజలకు గుర్తు చేసేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.2,500 మహాలక్ష్మి పథకం, రైతులకు ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా, రూ.4 వేల చేయూత పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు భరోసా వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే బాకీ కార్డుల పంపిణీ చేపట్టాం. ప్రజలు తమ హక్కులను, ప్రభుత్వ హామీలను మర్చిపోలేదు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి, హామీల అమలు కోసం నిరంతరం పోరాటం చేస్తుంది అని నాయకులు పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీలను నెరవేర్చే వరకు నిరసనలు, ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బొర్లం గ్రామ బీఆర్ఎస్ నాయకులు మన్నే అనిల్, మమ్మాయి లక్ష్మణ్, దొంతుల రాజ్‌కుమార్, దొంతుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ బీజేపీలో భారీ చేరికలు..

### బీజేపీ గూటికి కాంగ్రెస్ మాజీ ఉపసర్పంచ్ సాయిలు... బాన్సువాడలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం... మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ...



బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం దిశగా చేరికలు జోరందుకున్నాయి. ధమరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ బాసొల్లా సాయిలు బీజేపీలో చేరారు. బీజేపీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ సమక్షంలో ఆదివారం ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎండల లక్ష్మీనారాయణ బాసొల్లా సాయిలుకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారని అన్నారు. బాసొల్లా సాయిలు చేరికతో ధమరంచ గ్రామంతో పాటు బాన్సువాడ నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బాన్సువాడలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. బీజేపీలో చేరిన బాసొల్లా సాయిలు మాట్లాడుతూ.. ఎండల లక్ష్మీనారాయణ నాయకత్వంలో, బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు చందూరి హన్మండ్లు, బీర్కూర్ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, చేపూరి హన్మండ్లు, బలరాం, సాయి బాబా, రవికాంత్, నందు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నిరసన...




### అమర ప్రసాద్ దిష్టిబొమ్మ దగ్ధం.. దళిత సంఘాల ఆగ్రహం..

బాన్సువాడు బతుకమ్మ : భారత రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపిస్తూ కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో దళిత, బహుజన సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అమర ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్గం చేసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ద్వారా లభిస్తున్న హక్కులు, ఫలాలను అనుభవిస్తూ అదే రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.
ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలోని వివిధ వర్గాల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆరోపించారు. అమర ప్రసాద్ చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు ఆయన బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని సామాజిక సామరస్యానికి భంగం కలగకుండా వ్యవహరించాలని సూచిం చారు. అంబేద్కర్‌ను, భారత రాజ్యాంగాన్ని అవమానించే చర్యలను సహించబోమని దళిత, బహుజన సంఘాల నాయకులు స్పష్టం చేశారు. అమర ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో బోర్లం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కమ్మరి నర్సింలు, గ్రామ సర్పంచ్ మన్నే రమేష్, మాజీ సర్పంచ్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్. నర్సింలు, గొబ్బూరు జనార్దన్ రెడ్డి, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు మన్నే చిన్న సాయిలు, దళిత బీసీ సంఘాల నాయకులు మంద శ్రీనివాస్, మమ్మాయి లక్ష్మణ్, బొప్పని శీను, పోతురాజు లింగం, మన్నే అనిల్ కుమార్, మన్నే ఐకేపీ సాయిలు, కల్లూరి రాజారామ్, ఎర్రోళ్ల బాలు, గుజ్జరి నాగరాజు, డాక్టర్ సాయిలు, మన్నే నాగభూషణం, కమ్మరి గంగారం, వెంకటరత్నం, మన్నే సురేష్, మన్నే విట్టల్, బేగరి సెంట్రింగ్ సాయిలు, మన్నే సాయిప్రసాద్, ఎన్. విష్ణు, శివ సంగమేశ్వర్, ముస్లిం మైనార్టీ యువకులు సయ్యద్ నిసార్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.